## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



▪ దేవాదాయ శాఖలో నూతన పాలక మండలి నియమించండి

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జూన్ 22 :-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మర్యాద పూర్వకంగా కలిసి తాండూరులోని పలు దేవాలయలలో నూతన కమిటీ చైర్మన్ మరియు సభ్యులను నియమించవలసిందిగా కోరారు.తద్వారా తాండూరు నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాల అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి కి వివరించారు. దీనికి మంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## మైల్వార్ గ్రామాన్ని పర్యవేక్షించిన తహసిల్దార్





జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జూన్ 22 :- మండల కేంద్రంలోని మైల్వార్ గ్రామాన్ని తహసిల్దార్ వై.వెంకటేష్ శనివారం నాడు తనిఖీ చేయడం జరిగింది.అలాగే గ్రామంలోని సమస్యల పై ఆరా తీశారు.మరియు సర్వే నంబర్ 235 అసైన్డ్ భూమిని కూడా తన సిబ్బందితో కలసి తనిఖీ చేయడం జరిగింది.

## స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో కృషి చేస్తున్న పలువురిని స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగింది.అందులో భాగంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన గంట పద్మ (తాజా మాజీ సర్పంచ్) చేసిన సామాజిక సేవలు గుర్తించి స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షుడు వైద్యుడు మధుకర్ రెడ్డి తెలిపారు.వీరికి ఈ నెల 26 తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా గంట పద్మ కు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు.స్ఫూర్తి పురస్కారానికి ఎంపి కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర సహాయ మంత్రిని కలసిన రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్




జనవాహిని జూన్23 గోదావరిఖని ప్రతినిధి: - ప్రజల ఆశీర్వాదం తో, మోడీ సహకారం తో రెండవ సారి ఎంపీ గా గెలిచి కేంద్ర సహాయ మంత్రి బాధ్యతలు పొంది కరీంనగర్ గడ్డ మీద అడుగుపెట్టిన బీసీ ముద్దు బిడ్డ బండి సంజయ్ అన్న ని కలిసిన రామగుండం బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి పోషం శాలువా తో సత్కరించి నాగలి ని బహుకరించిన వారి లో.పిడుగు కృష్ణ ముదిరాజ్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, కొమ్ము గట్టయ్య, మిట్టపల్లి సతీష్, నవీన్ గౌడ్, గుండబోయిన భూమయ్య, నాయకులు ఒక్కక్కరిగా శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సంజయ్ అన్న అంటే ఒక నాయకుడు అనే భావన కంటే చిన్న పెద్దా అందరికీ మా అన్న అనే భావననే ఎక్కువగా ఉంటుంది. అలాంటి మన సంజయ్ అన్న కేంద్ర సహాయ మంత్రి స్థాయికి ఎదగడం మన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే కీర్తి కిరీటం. రామగుండం నియోజకవర్గంలో కూడా సంజయ్ అన్న నాయకత్వ ప్రభావితం యువకులలో అధికంగా ప్రభావితం చేసింది. త్వరలో ఒక కార్యక్రమం నిర్వహించి అన్నని రామగుండం రావాలని ఆహ్వానించడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడుగు కృష్ణ ముదిరాజ్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్,జనగామ భూమన్న,కోమ్ము గట్టయ్య,గోపగాని నవీన్ గౌడ్,మిట్టపల్లి సతీష్ ,కందుల సత్తయ్య,చిలువేరు కుమార్,బరిగెల ప్రసాద్,పాతరవేణి కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లి గ్రామంలో రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో మరియు బొంపెల్లి, పెద్దకాల్వల గ్రామాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే





పెద్దపల్లి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :-పెద్దపల్లి మండలం, బొంపల్లి గ్రామంలోని రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి రథోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అదే గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన అంతర్గత సి.సి రోడ్డును ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.పెద్దపల్లి మండలం, పెద్దకల్వల గ్రామంలో శుక్రవారం రోజున (డీఎంఎఫ్టీ)10 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన అంతర్గత సి.సి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ, ఎంపీటీసీ మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, సింగిల్ విండో నాయకులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్‌కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,బొంపెల్లి,పెద్దకల్వల గ్రామాల ప్రజలు, మహిళలు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత





పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్లీ ఇన్వాలిడేటెడ్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 23 కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శుక్రవారం జి.ఎం కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర రావు, ఏ.పి.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.వెంకట రమణ,ఎస్.వో.టు.జి.ఎం. బి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి.వై.పి.ఎంలు గుర్రం శ్రీహరి,వి.సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.